గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	,,	14-00
3 నెలలకు	,,	7-00
విడికాపీ	7	నయాపైసలు
ఆదివారం సంచిక	10	,,

మూడు నెలలకు తక్కువచందా తీసుకోబడదు.

స్థాపితము 1926 రిజిస్టర్ నెం. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి 16 సంచిక 334 * హైద్రాబాదు 21—12—1963 శనివారం * 4 పేజీలు 7 నయాపైసలు

నగరాల పునర్వ్యవస్థీకరణ

లోకసభలో నేడు శ్రీ. టి.టి.కె. ప్రకటనావకాశం

న్యూఢిల్లీ, డిసెం 20

కాంట్రాక్టరీ అలవెన్సులమంజూరీవిషయమై నగరాలను తిరిగి వర్గీకరించే వ్యవహారాన్నిగురించి రేపు కేంద్రార్థికమంత్రి శ్రీ టి.టి.కృష్ణమాచారి ప్రకటన చేస్తారని తెలుస్తున్నది.

గోవా లోకసభ సమావేశాలు కాలనిర్ణయంతో పాటు వాయిదాపడుతాయి. ఆలోపల అవినీతి, చెరకు ధరలకు సంబంధించి అనధికార తీర్మానాలు చర్చింపబడుతాయి.

రాజ్యసభ సోమవారమునాడు కూడా సమావేశమౌతుంది.

సంస్థాగత ఎన్నికల్లో 2 లక్షల మందికే ఓటు హక్కు

మంత్రులకు కూడా కాండక్ట్ రూల్స్

శ్రీ కామత్ వాదన : మంత్రులు తమ ఆస్తుల నివేదికల్ని పార్లమెంటుకు సమర్పించాలన్న అనధికారబిల్లుచర్చ వచ్చేసమావేశానికివాయిదా

న్యూఢిల్లీ, డిసెం 20

మంత్రులు ప్రతియేటా తమ ఆస్తులు—అప్పుల నివేదికల్ని పార్లమెంటుకు సమర్పించాలని కోరుతూ పి.ఎస్.పి. సభ్యుడు శ్రీ హెచ్.వి. కామత్ తెచ్చిన అనధికార తీర్మానంపై చర్చకు గడువు పెంచాలని పలువురు అభ్యర్థించినందున నేడు ముగియాల్సిన చర్చ లోకసభ వచ్చే సమావేశానికి వాయిదా వేయబడింది.

మంత్రులు-తమ ఆస్తులు-అప్పుల నివేదికల్ని పార్లమెంటుకు సమర్పించేట్లు చేయాలని ప్రధానిని కోరుతూ అందువల్ల నిర్దుష్టము నిజాయితీపూర్వకమైన పరిపాలనను కట్టుబిట్టు చేసినట్లవుతుందనీ మంత్రులపొరపాట్లను ప్రధాని కప్పిపుచ్చుతుంటారన్న అభిప్రాయము సమసిపోతుందనీ శ్రీ కామత్, కమ్యూనిస్టు ఉపనాయకుడు శ్రీ హీరేన్ ముఖర్జీలు పేర్కొన్నారు.

శ్రీ కె.సి. శర్మ (కాం) ఈ బిల్లు మంత్రిపదవికే అవమానం ప్రతిపాదకమన్నారు. శ్రీ నిహ్లాసన్‌సింగ్ (కాంగ్రెసు) కాంగ్రెసు మంత్రులుగాని ఎం.పి.లుగాని బాధ్యతాయుత పదవుల్లో ఉన్నప్పుడు రెండు వేతనాలు సంపాదించడం ఎవరికుగలేదని ప్రజలకు తెలియచూపడం అవసరమేనన్నారు.

ప్రస్తుతం మంత్రుల లోపాలను సరిదిద్ది వారిమీద నిఘాఉంచే వ్యవస్థ ఏమీ లేనేలేదు కాబట్టి ప్రభుత్వోద్యోగులకు వర్తించే సర్వీసు ప్రవర్తన నిబంధనావళిని మంత్రులకు కూడా వర్తింపచేయడంమంచిదని బిల్లు ప్రతిపాదకుడు శ్రీ కామత్ సూచించారు. ఈ బిల్లులోని అంశాల్ని రాజ్యాంగ నిర్మాత కీ. శే. అంబేద్కర్ కూడా బలపరిచిఉన్నట్లాయన పేర్కొన్నారు. కాంగ్రెసువాదులే అవినీతి, లంచగొండితనాన్ని గురించి విమర్శలు చేస్తున్నారనీ కాంగ్రెసు అధికారంలోకి వచ్చినపదవీ నిరుపేదలు లక్షాధికారులయ్యారని కాంగ్రెసు అధ్యక్షులే అన్నారనీ శ్రీ కామత్ అన్నారు. మంత్రికాకమునుపు సైకిల్ కూడా లేనివారు యిప్పుడు కొన్ని ఖరీదైన కార్లకు యజమానులుగా మారినవారున్నారని శ్రీ కామత్ ఆరోపించారు.

ప్రధాని చాలా చిన్నకారు వాడుతుంటారు కదా అని జోషి అల్వా అనగా ఈ సూచనాని కి అపవాదం లేకపోదని శ్రీ కామత్ ప్రస్తావించారు.

అది ప్రజా భాషగా పరిగణింపబడజాలదనీ తనకు వ్యక్తిగతంగాకూడా సంస్కృతంపై ఎంత అభిమానంఉన్నా ప్రతి విద్యార్థీ మాధ్యమిక విద్యాస్థాయివరకూ సంస్కృతము చదివితే మంచిదేనని తానెంతగా భావించినా ఆ భాషను రాజ్యాంగబద్ధం చేయడం సాగదనీ వివరించారు. సంస్కృతానికి అధికారభాషా పరిగణన లేకపోయినా దానికెంతో గౌరవస్థాన మీయబడుతున్నదన్నారు.

తన బిల్లును అభిప్రాయ సేకరణకై నివేదించాలన్న శ్రీ భట్టాచార్య ప్రతిపాదన ఓడింపబడింది.

ఇండియా-నేపాల్ వాణిజ్య సంబంధాలు

త్వరలోనే నేపాల్‌తో దీర్ఘకాలిక వాణిజ్య ఒప్పందం

న్యూఢిల్లీ, డిసెం 20

నేపాల్‌తో భారతదేశం దీర్ఘకాలిక వాణిజ్య ఒప్పందాన్ని చేసుకోబోతున్నదని ఈ సందర్భంగా తాము వచ్చే నెలలో నేపాల్ వాణిజ్య మంత్రి ఆహ్వానంపై ఖాట్మండు వెళ్లుతున్నామని అంతర్జాతీయ వాణిజ్య మంత్రి మనుభాయిషా నేడు లోకసభలో ప్రకటించారు.

భారతదేశంపై చైనా దాడిచేసిన తర్వాత తొలి ఐదు నెలల్లో ఇండియా నేపాల్‌ల వాణిజ్యం చాలా దెబ్బతిన్నదని అట్టిది ఇప్పుడు పూర్వ స్థితికి రావడమేకాక వాణిజ్య ఆర్థిక విషయాలలో ఉభయదేశాలమధ్య సంబంధాలు చాలా అభివృద్ధి చెందాయని శ్రీ మనుభాయిషా తెలిపారు. హెచ్.వి. కామత్ వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ గత ఎనిమిది నెలలుగా నేపాల్‌కు భారతదేశం రెండితల సరుకుల ఎగుమతి చేసిందన్నారు వీరు. కామత్ నేపాల్‌కు చైనా విశేషంగా సరుకుల ఎగుమతి చేయబోతున్నదని ఇందువల్ల నేపాల్‌తో భారతదేశానికి గల వాణిజ్యం దెబ్బతినగలదా? అని ప్రశ్నించారు. నేపాల్ పరిమిత ప్రాతిపదికపైననే చైనానుండి కొన్ని సరుకుల దిగుమతి చేసుకొంటున్నదని మనుభాయిషా సూచించారు.

ఇటీవల దూరప్రాచ్య దేశాల్లో 20వేల మైళ్ళదూరం తొలిప్రయాణం విజయవంతముగా జరిపి బ్రిటన్‌కు వచ్చిన హాకర్ సిడెలీ జెట్ విమానమిది. టోకియో, హాంగ్‌కాంగ్, సింగపూర్, కరాచీ, డెమాస్కస్, ఢిల్లీలకు ఈ విమానం వచ్చింది. ఇప్పుడిటువంటి జెట్ విమానాలు ఆరున్నాయి.

నగర రూట్లపై 2 ద్వారాల బస్సులు

నేటినుండి ప్రారంభం: వచ్చే సంవత్సరాంతానికి ఇటువంటి 150 బస్సులకై ఏర్పాటు

హైదరాబాద్, డిసెం 20

రేపు శనివారంనుండి నగరంలోని 1, 2, 3 రూట్లమీద రెండు ద్వారాలు ఉండే 21 సింగిల్ డెకర్ బస్సులు ఆర్.టి.సి.వారు ప్రవేశపెడుతున్నారు.

ఈ రెండు ద్వారాల సింగిల్ డెకర్లవల్ల ప్రయాణీకులు బస్సులు యెక్కి దిగడంలో ఎట్టి రద్దీగాని ప్రక్కుమ్మలాటగాని ఉండదు. ఒక ద్వారమునుండి ఎక్కేవారు ఎక్కుతుంటే మరోద్వారం నుండి దిగే ప్రయాణీకులు దిగవచ్చు.

ఈ బస్సులు రేపటినుండి ప్రవేశపెడుతున్న రూట్లమీద ఇప్పుడు నడుస్తున్న పాతబస్సుల్ని ఉపసంహరిస్తారు. వచ్చే మార్చినాటికి మరో 29 బస్సులు ఇటువంటివి ప్రవేశపెట్టగలరు. అప్పుడు ఈ బస్సులు యితర రూట్లకు కూడా విస్తరించబడుతాయి. 1964 సంవత్సరాంతంలోగా నగర రూట్లమీద వినియోగానికి రెండు ద్వారాల బస్సులు మరో వందవరకు తెప్పించబడగలవు.

క్రమంగా నగర రూట్లమీద రెండు ద్వారాల బస్సుల్ని ఆర్.టి.సి. ప్రవేశపెట్టబోతున్నదన్నమాట.

నేడు ఈ కొత్త రెండు ద్వారాల బస్సు వివరాలను ఆర్.టి.సి. అధ్యక్షుడు శ్రీ కటారీ, ప్రధాన నిర్వహణాధికారి శ్రీ వి.పి. రామారావులు పత్రికలవారికి తెలియజేశారు.

రాత్రి పార్సిల్ సర్వీసులవిస్తరణ

హైదరాబాద్-విజయవాడ నగరాల మధ్య రాత్రి ఎక్స్‌ప్రెస్ బస్సుల ద్వారా ఆర్.టి.సి. ప్రవేశపెట్టిన పార్సిల్ సర్వీసును 26వ తేదీనుండి మరి 5 కేంద్రాలకు విస్తరిస్తున్నారు. ఆ కేంద్రాలిని: నర్సాపూర్, తాండూర్, గూడెం, మచిలీపట్నం, నిజామాబాద్.

11 దినాల తర్వాత కాల్పుల విరమణ

లోబాచెర్రా ప్రాంతంలో పరిస్థితిని గురించి అస్సాం ముఖ్యమంత్రి ప్రకటన

షిల్లాంగ్, డిసెంబరు 20

ఐక్యఖాసీ జాంతియా కొండల సరిహద్దులందు నిన్నటికి పదకొండుదినాలుగా పాకిస్థాన్ కాల్పులు సాగుతున్న లోబాచెర్రా ప్రాంతంలో కాల్పుల విరమణకు నిన్నకుదిరిన ఒప్పందము ప్రకారం వైలాంగ్‌వద్ద నిన్నసాయంత్రం ఆరు గంటలకు, కులియాంగ్‌వద్ద గతరాత్రి కాల్పులు నిలిచిపోయినట్లు నేడు అస్సాం అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ బిమలాప్రసాద్ చాలిహా ప్రకటించారు. అస్సాం-తూర్పుపాకిస్థాన్ కమాండెంట్లమధ్య నిన్న దానేకీ అనుచోట కాల్పుల విరమణ ఒప్పందంకుదిరింది.

ఈ కాల్పుల విరమణను గురించి ప్రధాని శ్రీ నెహ్రూ శనివారంనాడు లోకసభలో ఒక విపుల ప్రకటన కావిస్తారనికూడా నేడు ఢిల్లీలో తెలియవచ్చింది.

శ్రీ చాలిహా అస్సాం శాసనసభలో ప్రభుత్వదృష్టి నాకర్షిస్తూ తెలిపిన ఒక ప్రతిపాదనకు జవాబుగా కాల్పుల విరమణ ఒప్పందం వివరాలు తెలియజేశారు.

లోబాచెర్రా ప్రాంతంలో 1959 వరకూ కూడా సాత జిల్లా సరిహద్దుల ప్రకారం సిల్హెట్‌ను ఉభదేశాలమధ్య సరిహద్దుగా పరిగణించారు. 1959 లో మంత్రుల స్థాయి సమావేశం జరిగి సైనిక సరిహద్దు రేఖ ఒకటి నిర్ణయించుకున్నారు. 1961-62 లో ఉభయ దేశాలవారూ పాత జిల్లా సరిహద్దులతో కలిసేట్టుగా ఉన్న సరిహద్దు రేఖను స్థిరపరచారు. ఈ సంవత్సరం ఆగస్టు 16 వరకూ ఈ సరిహద్దుల వెంబడి ఏమీ బోక్యం సంభవించలేదు.

ఇక కరీంగంజ్ సరిహద్దుల్లోని లాతి జిల్లా దుమాబారి ప్రాంతమందు డిసెంబరు 15 న కాల్పులు జరిగాయి. తరువాత విరమణ ఒప్పందం కుదుర్చుకొనబడింది.

భారత్ ఎలక్ట్రానిక్స్‌కు 46.86 లక్షల నికరలాభం

న్యూఢిల్లీ, డిసెంబర్ 20

బెంగుళూరునందుగల భారత ఎలక్ట్రానిక్స్ కర్మాగారం ఇప్పటివరకూ సంభవించిన నష్టాలన్నీ పూడ్చుకొని 1962-63లో రు. 46.86 లక్షల లాభం ఆర్జించింది.

ప్రభుత్వ రంగంలో ఉన్న ఈ కర్మాగారం వార్షిక నివేదిక ఈ వేళ లోకసభలో ప్రతిపాదించబడింది.

ఆస్తుల డిప్రిసియేషన్ విలువ క్రింద 27.58 లక్షలు, గాట్యుటీపథకంక్రింద 5.42 లక్షలు కేటాయించబడిన తరువాతనే పైన పేర్కొన్న లాభము అంచనా తేల్పబడింది.

ఈ సంవత్సరం లాభం క్రిందటేటి లాభంకన్న 26.53 లక్షలు యెక్కువ ఉన్నది.

ఈయేడాది భారత్ యెలక్ట్రానిక్స్ వారు కావించిన గణనీయకృషిద్వారా ట్రాన్సిస్టర్లు తయారు చేయబడ్డాయి. 1963మార్చినాటికి తయారైన ట్రాన్సిస్టర్ల విలువ 10.46 లక్షలు. రాడార్లు కూడా ఈ సంవత్సరం అక్కడ తయారౌతున్నాయి. ఉత్పత్తి సామర్థ్యాన్ని విస్తరింపజేసే దృష్టితో ఈకర్మాగారం మరికొన్ని విదేశీ కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంది.

బెర్లిన్ గోడదాటి 2వేల మంది తూర్పు బెర్లిన్ ప్రవేశం

బెర్లిన్, డిసెంబరు 20

పగటిపూట కమ్యూనిస్టు అధీనములోని తూర్పు బెర్లిన్‌కు వెళ్ళి 28 మాసాలక్రింద వదిలిన తమ బంధువుల్ని కలుసుకొని మళ్ళీ అర్ధరాత్రిలోగా పశ్చిమబెర్లిన్‌కు వచ్చే షరతుతో ఇవ్వబడిన అనుమతి పత్రాలు పుచ్చుకొని ఈ వేళ 2 వేలమంది బెర్లిన్ గోడనాటి తూర్పు బెర్లిన్‌కు వెళ్లారు. గతరాత్రి అనుమతి పత్రాలు జారీచేయడము ముగించే సమయానికి దరఖాస్తుదారులక్యూలో 26వేలమందిఉన్నారు. గాని ఈఉదయం 2వేలమందే వెళ్లారు. క్రిస్మస్ పండుగసందర్భంగా ఈ అనుమతి పత్రాలిచ్చారు.

కాంగ్రెసునియమావళిఉపసంఘం ముసాయిదా ప్రతిపాదనలు

సభ్యత్వ రుసుమునిధి పంపిణీ శాతంలోకూడా దిగువసంఘాలకు అధికవాటా

న్యూఢిల్లీ, డిసెం 20

ఇంతవరకూ కాంగ్రెసు ఎన్నికల్లో నాల్గణా సభ్యత్వము ఉన్నవారంతా ఓటువేసే హక్కు కలిగిఉన్నందున సంస్థాగతఎన్నికలలో 10 కోట్ల మందికి పైగా పాల్గొనేవారుగాని ఇక ముందు ఓటుహక్కును 2లక్షల మందివరకూ ఉన్న క్రియాశీల సభ్యులకే పరిమితంచేస్తూ కాంగ్రెసు నియమావళిని సవరించడాని నియమావళి ఉపసంఘం కొన్ని ముసాయిదా ప్రతిపాదనలు తయారు చేసింది.

కాంగ్రెసు నియమావళి ఉపసంఘం తెచ్చిన ప్రతిపాదనలను ఈ వేళాఖరుకు మూడు దినాలు సమావేశం కానున్న కాంగ్రెసు కార్యవర్గం పరిశీలిస్తుంది. పిమ్మట వాటిని భువనేశ్వర్ కాంగ్రెస్ మహాసభలో కూడా పరిశీలిస్తారు.

రెండేళ్లు వరుసగా కాంగ్రెసు సభ్యుడుగాఉండి ఆపిమ్మటపడాదికిరూపాయి చందా చెల్లించేవ్యక్తి క్రియాశీలి సభ్యుడుగా పరిగణింపబడుతున్నారు. కాని ఇప్పుడు ఇందుకు కూడా సవరణతేబడి కార్యవర్గం నిబంధించిన రూల్స్ ప్రకారం కనీస శిక్షణ పొంది, కనీస కార్యక్రమాన్ని నిర్వహించినవారే క్రియాశీలి సభ్యులౌతారు. వీరు ఏడాదికి కాంగ్రెసు నిధికోసం రు. 12 సేకరించాలి; ఏటా 50 మంది ప్రాథమిక సభ్యుల్ని చేర్పించాలి కూడా.

కాంగ్రెసులో అవాంఛనీయ వ్యక్తులు పదవులకు రావడాన్ని, దొంగ సభ్యత్వాల సమస్యను పరిష్కరించడానికి సంస్థాగత ఎన్నికల్లో ఓటు హక్కు క్రియాశీలి సభ్యులకే పరిమితం చేయాలని ఉద్దేశించబడుతున్నది.

కాంగ్రెసు నియమావళికి ప్రతిపాదిస్తున్న మరో మార్పు మండల కాంగ్రెసు సంఘాల రద్దు. వాటి స్థానే బ్లాకు కాంగ్రెసు సంఘాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తున్నారు. పట్టణాలు నగరాల్లోబ్లాకులు లేవు కాబట్టి అక్కడ మాత్రం వార్డు కాంగ్రెసు కమిటీలు పనిచేస్తాయి.

కొత్తగా త్రిపురాప్రదేశ్ కాంగ్రెసు కమిటీ - అగర్తలా కేంద్ర స్థానముగా ఏర్పాటు కావాల్సి ఉంది. పి.సి.సి.లు కాక గోవా, మణిపూర్, నాగరాష్ట్రం నేఫా, పుదుచ్చేరి ప్రాంతాలకు గాను ప్రాంతీయ కాంగ్రెసు సంఘాలు ఉంటాయి. పి.సి.సి.లు డి.సి.సి.ల సభ్యులంతా భారతజాతీయ కాంగ్రెసు ప్రతినిధులుగా ఉంటారు.

కాంగ్రెసు సంస్థకు వసూలయ్యే సభ్యత్వ రుసుమును ఈ దిగువ విధంగా పంచాలని కూడా ప్రతిపాదన తయారైంది:

ఎ.ఐ.సి.సి. 10 శాతం, పి.సి.సి. 25 శాతం; డి.సి.సి. 25 శాతం, బ్లాకు సంఘాలు 40 శాతం.

వ్యక్తి క్రియాశీలి సభ్యుడూ యేటా వసూలుసేసే రు. 12 నిధి కూడా దిగువ విధంగా విభజించ బడుతుంది:

ఎ.ఐ.సి.సి.కి రు. 7 ఇందులో 5 రూపాయలు ఎన్నికల నిధికి కేటాయిస్తారు. పి.సి.సికి 2 రూపాయలు, డి.సి.సికి 3 రూపాయలు ఇస్తారు.

నియమావళి ఉపసంఘం తయారు చేసిన ఈ ముసాయిదా ప్రతిపాదనలు ఎ.ఐ.సి.సి. సభ్యులందరకూ పంపబడ్డాయి. ఈ ఉపసంఘం సభ్యులు వీరు:

శ్రీయుతులు లాల్ బహాదర్ శాస్త్రి, ఎస్.కె. పాటిల్, అతుల్యఘోష్, బిజూపట్నాయక్, సి.బి. గుప్త, ఇద్దరు కాంగ్రెసు కార్యదర్శులు.

ఏర్ లైన్స్ కార్పొరేషన్‌కు 20.91 లక్షలలాభం

న్యూఢిల్లీ, డిసెం 20

ఇండియన్ ఏర్ లైన్స్ కార్పొరేషన్‌కు 6-63 సంవత్సరంలో మొత్తం 1731.42 లక్షల ఆదాయంరాగా ఖర్చులు పోను 20.91 లక్షల లాభం మిగిలింది.

ఐ.ఎ.సి. వార్షిక నివేదిక ఈవేళ లోకసభకు సమర్పించబడింది.

1961-62 లో ఆదాయంకన్న ఈ సంవత్సరంలో ఏర్ లైన్స్ ఆదాయం దాదాపు 2 కోట్లు పెరిగింది. సంవత్సరాంతానికి ఐ.ఏ.సి. కి 69 విమానాలున్నాయి; అందులో 48 డకోటాలు భారతదేశంతోని 67 నగరాలకు ఇతర దేశాలకూ విమాన సర్వీసుల్ని నడుపుతున్న ఏర్ లైన్స్ ద్వారా 62-63 లో 9 లక్షల మందికిపైగా ప్రయాణికులు వెళ్ళారు. పర్యటకుల సంఖ్య ఈ యేడాది. తగ్గినప్పటికీ ఐ.ఏ.సి. విదేశీయ దవ్యార్జన తగ్గలేదనీ మొత్తం ఆదాయంలో 15 శాతం విదేశ ద్రవ్యమే ఐ.ఏ.సి. కి లభించిందనీ కారవెల్ విమానాల్ని ప్రవేశపెడితే విదేశీ ద్రవ్యార్జన పెరుగవచ్చునని నివేదికలో తెలుపబడింది.

ఇండియాపట్ల ప్రపంచ ఆర్థిక వేత్తల నిరాశ

ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ అశోకమెహతా హెచ్చరిక

న్యూఢిల్లీ, డిసెం 20

భారతీయార్థికాభ్యున్నతిపట్ల శ్రద్ధాసక్తులున్న విదేశీ ఆర్థిక వేత్తలు ప్రస్తుతం కొంత దిగజారారనీ తామనుకున్నంతగా ఇండియా అభివృద్ధి సాధించలేదని వారు భావిస్తున్నారనీ ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ అశోకమెహతా నేడన్నారు.

ఇండియాపై విశ్వాసం కొంత సడలించిందని భారతదేశానికి హితులైనవారు కూడా కొంత వెనుకంజగానే భావిస్తున్నారనీ శ్రీ అశోకమెహతా తాను విదేశ పర్యటన సందర్భంగా వివిధ ఆర్థిక నిపుణులతో జరిపిన చర్చల సరళిని గురించి పార్లమెంటు సలహా సంఘం సమావేశంలో ముచ్చటిస్తూ నేడు వెల్లడించారు.

ఇక పారిశ్రామికులు, బ్యాంకర్లు తాము పెట్టుబడులు పెట్టాలంటే పరిపాలనా విషయక జాప్యాలు ఉన్నందున వెనుకాడుతున్నారని శ్రీ అశోకమెహతా పేర్కొని ఇందుకు పరిష్కారమేదైనా జరగాలన్నారు.

విదేశీ ధన సహాయం లభించడానికి ఈసారి కష్టమే అవుతుందంటూ వచ్చేయేడు బ్రిటన్‌లో ఎన్నికలు జరుగుతాయి కావున ఏయే పరిణామాలు వస్తాయో ఎవరికీ తెలియదనీ అమెరికాలో ఎన్నికలు లేకపోయినా ఆ ప్రభుత్వం ఏమీ చేసేది ఏమిచేయనిదీ అవగతం కాదనీ శ్రీ మెహతా పేర్కొన్నాడు.

ఐరోపాలోని దేశాలతోను, ఇతర పాశ్చాత్యదేశాలతోను ఇండియాకు గట్టి సంబంధాలున్నాయని తాను భావించడంలేదనీ ఇకా సంబంధాలు దృఢపరచుకోబడాలనీ శ్రీ మెహతా అన్నారు. ప్రపంచ బ్యాంకు చాలా సహాయపడుతున్నదిగాని అది భారత ప్రభుత్వానికి అనేక విషయాల్లో కావిస్తున్న విమర్శల్ని భారత ప్రభుత్వం పెడచెవిని పెడుతున్నట్లు భావిస్తున్నదని శ్రీ అశోకమెహతా చెప్పారు.

యునైటెడ్ స్టేట్సుకు సుకర్నో హెచ్చరిక

జకార్తా, డిసెం 20

హిందూమహాసముద్రం వరకు యునైటెడ్ స్టేట్సు తన ఏడవ నౌకాదళ కార్యకలాపాల విస్తరించినా మలేసియాను ఎదుర్కొనడానికి ఇండోనీషియా తీసుకొన్న నిర్ణయం మారబోదని ప్రసిడెంటు సుకర్నో ప్రకటించారు.

యునైటెడ్ స్టేట్సు ఏడవ నౌకాదళాన్ని కాదు రెండు, మూడు నాల్గు, ఏడు లేక ఎన్ని నౌకాదళాల దపినా ఇండోనీషియా తెక్కచేయదని మలేసియాను అణచి పారవేయడగని సుకర్నో హెచ్చరించారు. యునైటెడ్ స్టేట్సు, వియత్‌నామ్, లావోస్, కొరియా, కాంబోడియాలలో పొందిన నష్టాల గమనించి ఐనా తన తత్వాన్ని మార్చుకోవాలని ఈ దేశాల అది విభజించగలిగినా ఇండోనీషియాను విభజించలేదని అన్నారు వీరు.

బ్రిటిష్ రాణికి డా॥ మెహతాచే అధికార పత్ర సమర్పణ

లండన్, డిసెం 20

ఈవేళ బకింగ్‌హాం రాజభవనంలో బ్రిటన్‌లోని భారత హైకమీషనరుగా నియమింపబడిన డా॥ శివరాజ్ మెహతా భార్యాసమేతంగా బ్రిటిష్ రాణి ఎలిజబెత్‌ను కలిసి అధికార పత్రాలు అందజేశారు.

ప్రకటన

ది స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్

మేనేజిమెంటు వారు

ఆంధ్రప్రదేశ్ లోని

నల్గొండ జిల్లా

హుజూర్ నగర్ బ్రాంచిని

నేటినుండి

ప్రారంభించుచున్నామని తెలుపుటకు సంతసించుచున్నారు.

నేపాల్ లో రాజకీయ నాయకుల విడుదల, అరెస్టు

కాట్మండు, డిశం 20

నేపాల్ మాజీ ప్రధాని బి. పి. కోయిరాలా సోదరులిద్దరు జైలు నుండి విడుదల చేయబడిన కొన్ని గంటలలోగానే తిరిగి అరెస్టు చేయబడినారు. వీరుగత 36 మాసాలనుండి డిటెన్షన్‌లో ఉంటున్నారు.

నేపాల్ సెక్యూరిటీ ఆక్టుక్రింద మళ్ళీ అరెస్టు చేయబడిన వీరిద్దరి పేర్లు గిరిజా ప్రసాద్ కోయిరాలా, తారిణి ప్రసాద్ కోయిరాలా, ఇదే విధంగా జైలునుండి విడుదల చేయబడిన కొద్ది గంటలలోగానే నేపాల్ పార్లమెంటు మాజీ సభ్యులు మరో ఇద్దరు అరెస్టు చేయబడినారు. వారి పేర్లు దోతేంద్ర బహద్దరు అమాత్య, మాధవ్ సింగ్.

దేశంలో భూములకు సాగుబడి సామర్థ్యం

న్యూఢిల్లీ, డిశం 20

దేశంలో 1962 మార్చి ఆఖరు నాటికి 12,812 వేల ఎకరాల భూమికి సాగుబడి సామర్థ్యం కల్పించడం జరిగినదని, 1962-63వ సంవత్సరంలో 10,599 వేల ఎకరాలకు ఆ సదుపాయాలు వినియోగించడం జరిగినదని కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి డా॥ కె. ఎల్. రావు లోకసభలో శ్రీ యన్. శ్రీరామరెడ్డి ప్రశ్నకు యిచ్చిన సమాధానములో తెలియ చేశారు.

1963 మార్చినాటికి 14.267 వేల ఎకరాలు సాగుచేయడానికి సదుపాయాలు కల్పించడం జరిగినదనీ, అయితే 2,257 వేల ఎకరాలకు మాత్రం వినియోగించడం జరుంలేదనీ, వీరు సూచించారు.

బొగ్గు డిమాండులో ప్రస్తుతమాంద్యం

శాశ్వతంగా కొనసాగదని మంత్రి సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 20

బొగ్గు డిమాండులో ప్రస్తుతము ఏర్పడిన మాంద్యము ఎల్లకాలము ఉంటుందని భావించడానికి వీలు లేదని నిన్న రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయములో ఉక్కు, గనులు, భారీ ఇంజనీరింగ్ పరిశ్రమలమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యము తెలిపారు. అందువల్ల బొగ్గు ఉత్పత్తిని యథాప్రకారం కొనసాగించాలనీ దేనిని భవిష్యత్తుకై ఏర్పరచుకున్న లక్ష్యాల తృప్తి మాత్రములో సాధింపలేమని వీరన్నారు.

యు.పి.లోని సింగౌలిబొగ్గుగనులు దేశములోని ఇతర గనులతోపాటు అభివృద్ధి పరచబడుతాయని సి. డి. పాండే వేసిన ప్రశ్నకు ఈమంత్రి సమాధాన మిచ్చారు. సింగౌలి గనులలో ఇప్పుడు 3.28మిలియన్ టన్నులబొగ్గు ఉత్పత్తి అవుతున్నది. ఈ ఉత్పత్తి 4.10 మిలియన్ టన్నులకు పెంచబడుతుంది. దీనిలో ఉత్పత్తి అయ్యే మొదటి రెండవ గేడు బొగ్గు దక్షిణాది అవసరాలకు సరిపోగలదు.

లోబా చెరావద్ద కాల్పుల విరమణ

పాకిస్తాన్ కమాండర్ అంగీకారం

షిల్లాంగ్, డిసెంబరు 20

తాబాబిళ్ళ వద్ద నిన్న ఉదయము జరిగిన సెక్టరు కమాండర్ల సమావేశం ఖాసిజైంతియా కొండల సరిహద్దులో గల లోబాచెరావద్ద కాల్పుల విరమించడానికి తూర్పుపాకిస్తాన్ ప్రభుత్వము అంగీకరించింది.

ఈ ప్రాంతములో తూర్పుపాకిస్తాన్ సైనికులు అక్రమముగా ఆక్రమించుకున్న భారతభూభాగమునుండి వైదొలగడానికి గూడా ఈ సెక్టరు కమాండర్ల సమావేశములో అంగీకారము కుదిరింది.

తిరుపతి విశ్వ విద్యాలయంలో "డీన్" పదవి

కర్నూల్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ నియామకం

హైదరాబాద్, డిసెం 20

కర్నూల్ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యన్. వెంకటేశ్వర్లను తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయములో వైద్య శాస్త్ర డీన్‌గా నియమించినట్లు తెలుస్తున్నది.

శ్రీ విశిష్టాద్వైత వేదాంత కాలక్షేప గోష్ఠి

హైదరాబాదు, డిసెం 20

శ్రీరామమందిరం గౌలిగూడలో ఈ సంవత్సరము ధనుర్మాస సందర్భములో 14-1-64 వరకు శ్రీవైష్ణవ మహాసభా పక్షమున తిరుప్పావై కాలక్షేపమును సాయంత్రము 6 గంటల నుండి శ్రీ ఉ. వే. శ్రీమాన్ గోవర్ధనం నరసింహాచార్య స్వామి వారు జరుపుచున్నారు.

శోభకృత్ నామ సం॥ పుష్య శు॥ పంచమి ప 2-42 ధనిష్ఠ సా 5-0 రా వ 12-20 మొ: 1-58 వరకు (శాలివాహన శకము: 30-9-1885) 21-12-1968 శనివారము

"పుత్రదారబంధుమిత్రసక్తుడు కొంపిం బడిన గజమునట్లు యెడరు నొందు భోగజాలపరుడు వాగు రాజాల సంపతిత మృగ తుషముల భంగిందలగు."

—భారతము (శాంతి)

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 35280

21 డిసెంబరు 1968

శనివారము

విదేశ ప్రయాణీకులకు సౌకర్యాలు

—(o)—

ఈ వారం రాజ్యసభలో విదేశ ప్రయాణీకులకు మన దేశంలో కల్పించవలసిన సౌకర్యాలను గురించి కొంత చర్చ జరిగినది. ఈ చర్చసందర్భములో ప్రసంగించుచు కేంద్ర ప్రభుత్వ రవాణా శాఖమంత్రి శ్రీ రాజ్ బహద్దుర్ సభ్యులు చేసిన విమర్శలలోని కొన్ని విషయాలను పూర్తిగా అంగీకరించినారు. అంతేకాదు విదేశ ప్రయాణీకుల విషయములో కస్టమ్స్ నిబంధనలను గూడ కొంత సడలించుటకు నిశ్చయించినామని తెలిపినారు. కొంచెము ఆలస్యముగానయినప్పటికిని కేంద్ర ప్రభుత్వ రవాణాశాఖ మంత్రిగారు విదేశ యాత్రికులకు ప్రత్యేక సౌకర్యాలను కల్పించవలసిన అవశ్యకతను గుర్తించుట ముదావహమైన విషయము. విదేశాలనుండి మన దేశానికి పర్యటనకై వచ్చే యాత్రికులు యిబ్బందులకు గురి అయ్యే నిదర్శనాలు మన దృష్టికి వచ్చుచున్నవి. చిన్న చిన్న విషయాలలో అవరోధము కల్పించు విధానము సముచితమైనది కాదు.

కొన్ని సందర్భాలలో విదేశ ప్రయాణీకులకు చికాకు కల్పించే విధముగా కస్టమ్స్ అధికారులు వ్యవహరించిన సంఘటనలు పత్రికలలో గూడ వివరించబడినవి. ఈ సంఘటనలు సమర్థించతగినవికావు. రెవిన్యూ బోర్డు యీ సంఘటనలను గుర్తించి విదేశీయులతో వ్యవహరించుటకు కస్టమ్స్ అధికారులకు కొంత శిక్షణ నిచ్చుటకు నిర్ణయించినదని శ్రీ రాజ్ బహద్దుర్ తెలిపినారు. దూర దేశాల నుండి మన దేశానికి వివిధ ప్రాంతాల సందర్శన కుతూహలముతో వచ్చు ప్రయాణము చేయు ప్రయాణీకులతో మర్యాదగా వ్యవహరించవలసి యుండును. నిబంధనలను అమలు చేయుట యనగా కఠినముగా వ్యవహరించుట కాదు. మృదువైన ప్రవర్తన మిక్కిలి ఆవశ్యకము. కేంద్ర ప్రభుత్వము యీ సత్యమును గుర్తించి తగు యేర్పాట్లను చేయదలచుట సమంజసమైన పద్ధతి.

విదేశ యాత్రికుల సమస్యను అనేక దృక్పథాలతో మనము పరిశీలించవలసి యుండును. వీరిలో వాణిజ్య వ్యాపారాదుల నిమిత్తము వచ్చువారుకొందరు,

శివవారం!

తన సామ్రాజ్యంకన్న, భార్యాపుత్రుల కన్న, తనకన్న సత్యమునే మిన్నగా ఆరాధించిన మహనీయుని చరిత్ర.

ఆదర్శలోక్ సమర్పించు:

హరిశ్చంద్ర తారామతి

నిర్మాత, దర్శకత్వం: ఆదర్శ.

సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారెలాల్.

తా: పృథ్వీరాజ్, జైమాల, బాబ్లు, హెలెన్, తివారి, బి. యం. వ్యాస్.

ప్రభాత్-హైదరాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-30

2వ వారం!

మరియు మెజస్టిక్-జాల్నా

-రామకృష్ణా పిక్చర్స్ రిలీజ్.

10వ సంయుక్త వారం!



సాగర్-హైదరాబాద్

శ్రీశాయ్ టాకీస్-బొల్లారం

2-00, 6-00, 9-30.

39వ.....వారం.....!

రాహత్

2, 6, 9-45

39వవారం: జి.ఆర్.టాకీస్—హనంకొండ
12వవారం: నాగేశ్వర్—కొత్తగూడెం
11వ వారం: భారత్—కరీంనగర్
10వ వారం: శ్రీకృష్ణా—సూర్యాపేట
9వ వారం: ఏటీటాకీస్—రాయచూర్

—భ్రమియా విడుదల.



హైదరాబాద్-ఎ

ఆదివారం డిసెంబరు 22

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం కార్యక్రమం వివరణ, 6-40 అం-వా, 6-45 భక్తి రంజని విజయవాడ నుండి రిలే) 6-55 సూక్తిముక్తావళి 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే) 7-30 అమరవాణి, 7-45 కమలాదేవి ధనశ్రీ: ఖయాల్, 8-00 అం-వా, 8-15 దేశభక్తి గీతాలు, 8-30 కమలాదేవి ధన(శ్రీ: ఖయాల్, 8-45 పిల్లలకు పాటలు, 9-00 బచ్చాంకేలియే, 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్, 1-00రగవల్లి, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రాదేశికు సుగం సంగీత్, 2-10 ఉ-వా, 2-20 బాలవినోదము, 3-00 నాటిక (విజయవాడ నుండి రిలే), 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశం, 6-20 నగర వాణి. 7-00 తె-వా, 7-15 మెహ్ఫిల్-ఇ-షేర్ (ఉర్దూ), 7-30 హైదరాబాద్ బివలె, 8-15 ఆంగ్లంలో, 8-30 లలిత సంగీతము, 8-45 ప్రసంగం (ఉర్దూ). 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీనుండి రిలే, 9-45 హైద్రాబాద్ బివలె. 10.30 అం-వా, 10-35 హైద్రాబాద్ బివలె, 11-00 ప్రసార సమాప్తి;

హైదరాబాద్-బి

కడప

262.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సా॥ 6-00 నుండి రా॥ 9-30 వరకు (హైదరాబాద్ మాతమే)

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

60.02 మీ (4990 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎవలె, 8-30 విజయూరి వరదరాజ అయ్యంగార్ మారెళ్ళ కేశవరావు: వయోలిన్, వి. ఎస్. లక్ష్మీనారాయణన్: మృదంగము, 9-30 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-10 మదురమణి అయ్యర్, 2-20 హైదరాబాద్ ఎ వలె, 4-00 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సంగీతోత్సవం [మద్రాస్ నుండి రిలే], 8-55 హైదరాబాదు ఎ వలె 9-15 ఆంగ్లంలో 9-25 విరామసంగీతం, 9-30 సంగీతోత్సవము (మద్రాసు నుండి రిలే), 11-00 ప్రసార సమాప్తి,

హైదరాబాదు-సి

245.9 మీ (1220 కిలోసై)

వివిధభారతి (రిలే)

విజయవాడ

357.1 (మీ 840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ 7-30 అమరవాణి [హైద్రాబాద్ నుండిరిలే], 7-45 కె. వి. నారాయణస్వామి, 8-00 అం-వా, 8-15 దేశభక్తి గేయాలు, 8-30 బాలవెల్లి, 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 ఎ. కె. సి, నటరాజన్: క్లారినెటు, 1-00 రంగవల్లి (హైద్రాబాద్ నుండి రిలే), 1-40 హిం-వా 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

3-10 సుడిగాలినాటిక రాచకొండ నరసింహమూర్తి, 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నేటి విశేషం, 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సంగీతోత్సవం (మద్రాసు నుండి రిలే) 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఆంగ్లంలో 9-25 ఈ నెల పాట, 9-30 ఢిల్లీనుండి రిలే, 9-45 సంగీతోత్సవం [మద్రాసు నుండి రిలే], 10-30 అం-వా, 10-35 సంగీతోత్సవము (మద్రాసు నుండి రిలే), 11-00 ప్రసార సమాప్తి.

విజయవాడ-బి

200 మీ (1500 కిలోసై)

వివిధభారతి (రిలే)

16వ సంయుక్త వారం

విఠల్ ప్రొడక్షన్స్:

గురువును మించిన శిష్యుడు

సుభాష్-ముషీరాబాద్

నేటినుండి ఆదివారమువరకు 4 ఆటలు: 11-30, 2-30, 6-00, 9-30

విజయలక్ష్మి-అమీర్‌పేట్

ఆటలు: 2-30, 6-00, 9-30

2వ వారం!

ప్రభాత్-నిజామాబాద్

—పూర్ణా విడుదల.

నేడే గొప్ప విడుదల

రజతోత్సవములు జరుపుకొన్న మహోజ్వల చిత్రం

అంజలీ పిక్చర్స్

సువర్ణసుందరి

(కొత్త ప్రింటు, తెలుగు)

తా: నాగేశ్వరరావు, అంజలీదేవి, రేలంగి, రాజసులోచన.

ప్యారడైజ్-సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-0, 9-30

—భ్రమియా రిలీజ్.

21వ సంయుక్త వారం

జగత్ టాకీస్-(సైదాబాద్)

ప్రతిరోజు 3 ఆటలు: 2-45, 6-15, 9-30 గం॥

రవీంద్ర ఆర్టు ప్రొడక్షన్స్: లక్షాధికారి

(తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, రేలంగి, రమణారెడ్డి, గుమ్మడి, గిరిజ, సూర్యకాంతం.

4వ సంయుక్త వారం!

సింధూర్ పిక్చర్స్ వారి:

చిత్తూర్ రాణి పద్మిని

తా: శివాజీగణేశన్, వైజయంతిమాల, రాగిణి, హెలెన్, నంబియార్, బాలయ్య.

దర్శకత్వం: చిత్రపు నారాయణమూర్తి.

రచన: శ్రీశ్రీ. సంగీతం: చంద్రం, సూర్యం. కళ: శేఖర్

కమల్-హైదరాబాద్ రాజేశ్వర్-సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-00.

—వాణి ఫిలిమ్స్ విడుదల.

కైరోకు వ్యతిరేకముగా పాక్ ప్రభుత్వ చర్యలు

ఇరాక్‌లోని బాతిస్టు పార్టీకి మందుగుండు సామగ్రిని పంపినటుల వెల్లడి

కైరో, డిసెంబరు 20

ఇరాక్‌లోని నాసర్ వ్యతిరేక బాతిస్టు ప్రభుత్వానికి పాకిస్తాన్ ప్రభుత్వము మందుగుండు సామాగ్రిని పంపినదని ఐతే ఆమందుగుండు సామాగ్రిని ఫీల్డుమార్షల్ అబ్దుల్ సలామ్ ఆరిఫ్ అందకుండా చేశాడని ఇక్కడికి సమాచారము అందినది.

ఈ మందుగుండు సామాగ్రి అందనటుల ఇరాక్‌లోని బాసా రేవు అధికారులనుండి లభించిన పత్రాల ఫోటో తీసి కుర్దిష్ ఉద్యమ అధికార పత్రిక ప్రచురించింది.

25 పౌండర్ తుపాకులకు షెల్‌లను 19 వేల రౌండ్లు 1963 ఆగస్టు 14వ తేదీన పాకిస్తాన్ ప్రభుత్వము "జోబార్" అను నౌకద్వారా పంపింది. ఈ షెల్‌లుకల 3375 పెట్టెలు ఈ నౌకానుండి దింపబడిరేవు అధికారులచే భద్రపరచబడినవి.

యెమెన్‌లో ప్రవాసానికి పోయిన ఇమామ్ బదర్‌కుగూడా పాకిస్తాన్ ప్రభుత్వము ఐక్యఅరబ్ రిపబ్లిక్‌కు ప్రభుత్వానికి వ్యతిరేకముగా అయుధ సహాయాన్ని చేసింది.

రిపబ్లిక్ దిన కవి సమ్మేళనం

న్యూఢిల్లీ, డిసెంబరు 20

1964 రిపబ్లిక్ దినోత్సవ ముషాయిరా (కవి సమ్మేళనం) జనవరి 24వ తేదీన ఎర్రకోటలో జరుగుతుంది. దీనికి మాజీ హోంమంత్రి లాల్ బహద్దుర్ శాస్త్రి అధ్యక్షత వహిస్తారు. దాదాపు 45మంది కవులు ఇందు పాల్గొంటారు.

కంపెనీ కార్యదర్శుల పరీక్షలు

దరఖాస్తుల స్వీకరణకు గడువు

న్యూఢిల్లీ, డిసెం 20

కేంద్ర ఆర్థికమంత్రిత్వశాఖలో రెవెన్యూశాఖకు చెందిన కంపెనీ చట్ట వ్యవహారాల విభాగం వచ్చే కంపెనీ కార్యదర్శుల పరీక్షకు సంబంధించి కింది పత్రికా ప్రకటన చేసింది.

కంపెనీ కార్యదర్శుల ప్రాథమిక, మాధ్యమిక, తుది పరీక్షలు 1964 ఏప్రిల్ నెల మొదటి వారంలో బెంగుళూరు, బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, ఎర్నాకులం, హైదరాబాదు, జయపూరు, కాన్పూరు, పాట్నా, మద్రాసులలో జరుగుతాయి.

ఈ పరీక్షలకు హాజరుకాగోరే అర్హులైన అభ్యర్థులు (1963 సెప్టెంబరు 30 లోగా నమోదు చేసుకున్న వారు) 1964 జనవరి 15వ తేదీలోగా "కంపెనీ చట్ట వ్యవహారాల విభాగం రెవెన్యూ శాఖ, కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ, రిజర్వు బ్యాంకు భవనం, న్యూఢిల్లీ" అనే చిరునామాకు తమ దరఖాస్తులు పంపుకోవాలి.

1964 అక్టోబరులో జరుగనున్న పరీక్షలకు హాజరుకాదలచిన అభ్యర్థులు 1964 మార్చి 31వ తేదీలోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలి.

ఇందుకు సంబంధించిన ప్రాస్పెక్టస్‌ను "ప్రచురణలశాఖ విభాగం మేనేజరు, సివిల్ లైన్సు, ఢిల్లీ" అనే చిరునామాకు వ్రాసి తెప్పించుకోవచ్చును, లేదా భారత ప్రభుత్వ ప్రచురణలను విక్రయించడానికి అధికారంపొందిన పుస్తకశాలలలో ఖరీదు చేసుకోవచ్చును.

విద్యుదుత్పాదన సెట్లు

భారత ప్రభుత్వంచే కొనుగోలు

న్యూఢిల్లీ, డిశం 20

దేశంలో అయిదు విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులకు అవసరమయ్యే విద్యుదుత్పాదన సెట్లను పెద్దమొత్తంలో ఇంటర్నేషన్ జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీనుంచి భారత ప్రభుత్వం కొనుగోలు జరుపుతున్నదని, ఈ కంపెనీ నుంచి ఇలా ఎక్కువ సెట్లను కొనడంవల్ల పొదుపు చెయ్యడానికి వీలవుతున్నదనీ నిన్న లోకసభలో శ్రీ పి. సి. బారువా, శ్రీమతి సావిత్రి నిగమ్ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ కేంద్ర ప్రభుత్వ నీటి పారుదల విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డా॥ కె. ఎల్. రావు తెలియచేశారు.

ఒకేసారి 62.5 మెగావాట్ల విద్యుదుత్పాదన శక్తిగల 14 సెట్లు కొనడంవల్ల ఆ కంపెనీ వాటి అసలు ధరలో దాదాపు 25 శాతం తగ్గించిందనీ, ఇవి రూ. 781.3 లక్షలకు లభించాయనీ, ధర తగ్గింపు మూలముగా దాదాపు రూ. 180 లక్షలు ఆదా అయ్యిందని కూడా డా॥ కె. ఎల్. రావు తెలియ చేశారు.

వీటిలో ఒక సెట్టు ఆంధ్రప్రదేశ్‌లో రామగుండం విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుకు పంపుతారని కూడా కేంద్ర మంత్రి తెలియచేశారు.

'సంఘ సంక్షేమం' రచయితల ధర్మం

డాక్టరు అమియా చక్రవర్తి ఉద్బోధ

మద్రాసు, డిసెం 20

మద్రాసు యూనివర్శిటీలో టాగోరు సౌరస్వత ఆచార్యులగు డాక్టరు అమియా చక్రవర్తి డిసెంబరు 17, మంగళవారంనాడు అమెరికా సమాచార కార్యాలయంలోని లిటిల్ థియేటరులో జరిగిన సాహిత్య అకాడమీ సౌరస్వత విద్వద్గోష్ఠిలో నేటికల్లోల ప్రపంచంలో రచయిత నిర్వహించదగు సునిశిత భూమికను గురించి ఉపన్యసించారు. మద్రాసులోని అమెరికన్ కాన్సుల్ జనరల్ డా॥ఆల్బర్టుబి ఫ్రాంక్లిన్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

బాస్టన్ యూనివర్శిటీలో మత సాదృశ్యాలు, సారస్వతాలలో ప్రొఫెసరుగాఉన్న డాక్టరు చక్రవర్తి ప్రస్తుతం మద్రాసు యూనివర్శిటీలో టాగోరు సారస్వతాల శాశ్వాలిక ఆచార్యులుగా పనిచేస్తున్నారు.

"ప్రపంచం అనుభవించే బాధలను రచయిత తానే పడుతున్నట్లు భావించాలి" అని చెబుతూ డాక్టరు చక్రవర్తి రచయిత తనకళను "సంఘసేవ"కు అంటే సోదరమానవుల ఉద్ధరణకు అంకితము చేయాలనీ తాను "సృష్టించే ప్రతీది అజరామరమైనదిగా" ఉండాలనీ వక్కాణించారు.

సాహిత్య అకాడమీ స్థాపకులలో ఒకరూ: మైసూరు విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షుడు, ప్రఖ్యాత చరిత్రకారుడు రచయిత, రాజకీయవేత్తనగు సర్దార్ కె. ఎం. పణిక్కర్ మరణానికి యీ సమావేశంలో సంతాప తీర్మానము చేయబడింది. "భిన్న వాదాలు, భావాలు మధ్య సహోద్యత. ప్రాకృతిక మమ సద్భావంపట్ల ఆసక్తి" గల స్వర్గీయ సర్దారుపణిక్కరు తనకు ముఖ్య స్నేహితుడనీ, కనుక "బయటివాని"గా కాక ఆయన మిత్రుడుగానే ఈ తీర్మానము ప్రతిపాదిస్తున్నాననే డాక్టరు చక్రవర్తి చెప్పారు.

డాక్టరు ఫ్రాంక్లిన్ మాట్లాడుతూ, డాక్టరు చక్రవర్తి, "రచయితభూమిని శిఖరగతిన విస్తరించి, నేడు దానికొక నిర్వచనమంటూ సాధ్యం కానంతగా పెరిగిపోయింది అన్నారు. ఒకప్పుడు రచయితలు వేళ్ళమీద లెక్కపెట్టగల్గినంతమంది మాత్రమే వుండే వారు- నేడు రచయితల సంఖ్య పెరిగి పోయినది. "రచయితలు గుంపులుగుంపులు" అన్న స్థితి వచ్చింది దీనితోపాటు చేలి సిజన్, చలనచిత్రాలు పఠితల సంఖ్యను తగ్గించినవి. ప్రపంచంలో అనేక రకాల సంక్షోభాలు ఉన్నవి.

తాము అనుభవించే సంక్షోభాన్ని పూర్తిగా అర్థంచేసుకొనే వారు రచనలు చేశారని చెప్పారాయన. రచయిత సునిశిత దృక్పథం "అంతర్గత పరిణామాలు, తీవ్ర ఐతిహాసిక శక్తులను గుర్తించే టట్టు చేస్తవి. అన్నారు డాక్టరుచక్రవర్తి. టాగోరు "విశ్వరహస్యాలు. దుష్టశక్తుల సమస్యల" పై కలాన్ని నడిపించారు అన్నారాయన. ప్రపంచ ప్రజల కష్టాలూ, బాధలూ చూచి ఆయన కరిగిపోయేవారన్నారు డాక్టరు చక్రవర్తి. మహాత్మాగాంధీ "కాలిలో ముల్లు గుచ్చుకొంటే తెలియని వ్యక్తి సత్వాతంతో బాధపడుతున్నాడు"అని వ్రాసినప్పుడు ఇదే భావం వ్యక్తపరిచారు అని అన్నారు శ్రీ చక్రవర్తి.

రచయితలు తమ ప్రజల గురించి, వారి కష్టాలనుగురించి ఎట్లా వ్యథపడుతారో తెలపటానికి పాస్టర్‌నకి యీట్సులను ఉదాహరించారాయన. వారు బాధపడి వారాశారు గనుక తరచు వారిలో కలిగే మనోభావాలే వారి రచనల్లో కనపడుతుంటవి. అందుకే "నీ రచన అనువాదానికి వీలయిందయితే నీవు కవివి కాదన్న మాటే"అని అన్నాడు శ్రీ పాస్తర్నకి పాస్తర్నకు అది ప్రవాసినప్పటి పరిస్థితుల శాకిడికి మనలో చాలా మందిమి తట్టుకోలేకపోయి ఉండే వారము అన్నారు శ్రీ చక్రవర్తి. ఆయన కల్లోల ప్రపంచంలో చిక్కుకొని ఉన్న విషణ్ణ హృదయుడైనప్పటికీ ఆయనలో ద్వేషంలో కనపడదు. హాస్యం, కవిత్వం ఆయన రచనలో ఉన్నది అన్నారు డాక్టరు అమియ చక్రవర్తి. పాస్తర్నకుకు ఒక సంగతి బాగా తెలుసు. శాశ్వాలికముగా పరిస్థితులు ఎంత దారుణముగా ఉన్నప్పటికీ దానికి తగిన ప్రతిక్రియ ఉండబోదన్నంతగా కాదు అని ఆయనకు తెలుసు. "చరిత్ర గడ్డకట్టిన సరస్సుకాదు. అదొక కొండపైనుంచి జారే నీటిజాలు వంటిది" అని గొప్ప రచయితలు భావిస్తారు. కనుక వారిలో ఆశాభావం ఎప్పుడూ నశించదు" అన్నారాయన.

సాహిత్య అకాడమీ మద్రాసు ప్రాంతీయ కార్యాలయ కార్యదర్శి డాక్టరు కె.ఎం. జార్జి డాక్టరు చక్రవర్తికీ, డాక్టరు ఫ్రాంక్లిన్‌కీ స్వాగతం చెప్పారు. ఈ సాహిత్యగోష్ఠికి వచ్చిన అతిథులతో హాలు నిండింది. వీరిలో ప్రముఖ రచయితలున్నారు.

దృశ్య, శ్రవ్యసాధనాలద్వారా విద్యాబోధన

జాతీయమండలి సమావేశం సిఫార్సులు

న్యూఢిల్లీ, డిసెం 20

దృశ్య, శ్రవ్య సాధనాల ద్వారా విద్యాబోధన వ్యవహారాల జాతీయ మండలి చతుర్థ ప్రణాళిక ఆధారంలోగా దేశములోని అన్ని విద్యాసంస్థలకు విద్యాబోధన నిమిత్తం దృశ్య శ్రవ్య సాధనాలు, ఇందునిమిత్తము శిక్షణపొందిన సిబ్బంది లభ్యం కావడానికి వీలుగా దృశ్య, శ్రవ్య సాధనాల ద్వారా విద్యావ్యాప్తికి సంబంధించిన వివిధ సమస్యలనుగురించి పరిశీలించేందుకుగాను ఒకసంఘం ఏర్పాటుకావాలని సిఫార్సుచేసింది;

ఈ మండలి ఈనెల 16, 17 తేదీలలో న్యూఢిల్లీలో సమావేశమైంది. దృశ్య, శ్రవ్య సాధనాల తయారీలోనూ, వాటిని వినియోగించడములోనూ ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చేందుకుగాను విద్యా వ్యవహారాల జాతీయసంస్థ తాలూకు నాలుగు ప్రాంతీయ శిక్షణ కళాశాలలోనూ శిక్షణ-ఉత్పత్తికే ప్రాధాన్యత నివ్వకోల్పోవలనికూడా ఈ మండలి సూచించింది. తక్కువఖరీదు దృశ్య పరికరాలు తయారుచెయ్యడానికి ప్రోత్సాహము కల్పించేదుకుగాను వివిధ పాఠశాలల ఉపాధ్యాయులకు, ఇన్‌స్పెక్టర్లకు శిక్షణ సంస్థలలో స్వల్పకాలిక శిక్షణ తరగతులు ఏర్పాటు చెయ్యవచ్చునని మండలి అభిప్రాయపడ్డది.

పాఠశాలలకు ఉద్దేశించిన ఆకాశవాణి ప్రసారాలకు సంబంధించినవిగా ఉండే బొమ్మలు మొదలైనవాటిని దృశ్య, శ్రవ్య సాధనాలద్వారా విద్యా వ్యవహారాల జాతీయ సంస్థ ముద్రించాలనికూడా ఈ మండలి సిఫార్సు చేసింది. ఈ కార్యక్రమం అమలు నిమిత్తం జరిగిన సమ్ము కేటాయింపులలో తగ్గింపులను భర్తీ చేయవలసిందిగా ఈమండలి రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది.

మండలి సమావేశానికి కేంద్రవిద్యా మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఆర్. ఆర్. సింగ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి వివిధ రాష్ట్రప్రభుత్వాల ప్రతినిధులు కేంద్ర ప్రభుత్వ కార్మిక, ఉపాధికల్పన మంత్రిత్వశాఖ, రక్షణ, ఆరోగ్య, సమాజాభివృద్ధి మంత్రిత్వశాఖల ప్రతినిధులు ఆకాశవాణి ప్రతినిధులు, అలిఘర్ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు హాజరయ్యారు.

డాక్టర్ల సలహాపై జాగ్రత్తతో కండ్ల జోళ్ళు తయారు చేయబడియున్నవి.



అందమైన ఫ్రేములతోగల అధునాతన స్టాకు ఇప్పుడే వచ్చినది.

హార్డీ అండ్ కంపెని

ఆప్తాల్మిక్ ఆప్టిషియన్స్

124 మహాత్మాగాంధీరోడ్, సికింద్రాబాద్ ఫోన్: 73116

ఇల్లు వేలం

22-12-63 ఆదివారం ఉ॥ 10-30 కు

కుత్బీగూడ (ఇసామియా బజార్‌వద్ద)లో గల ఒక ఇంటిని వేలంలో అమ్మదలచియున్నాము. స్థలవైశాల్యం 388 చ. గ. ప్లింట్ వైశాల్యం సుమారు 2,000 చ. అ. నిర్మాణం జాక్ ఆర్చ్. గ్యారంటీగా పెద్దభాగము ఖాళీ స్వాధీనం యివ్వబడును. మహారాష్ట్రులు, ఇతర శాకాహార వ్యక్తుల పరిసరములలో గలదు.

ఈ అవకాశాన్ని పోగొట్టుకొనకండి:

షా అండ్ కంపెని,

(సెంట్రల్ ప్రాపర్టీ కార్పొరేషన్)

హిమాయత్‌నగర్ పోస్టాఫీసు ఎదుట

లిబర్టీరోడ్, హైదరాబాద్-29

ఫోన్: 35843

(Kiran)

రక్తమరగడ్డ, తదితర చర్మవ్యాధులకు శక్తివంతముగా పనిచేయు

రింగోజోన్

ఆయింట్‌మెంట్ & లోషన్

RINGOZONE

RINGWORM OINTMENT. LOTION

జోన్ కెమికల్ కంపెని, బొంబాయి-13

శుభాకాంక్షలను గాని, అభినందనలను గాని...శుభాకాంక్షల టెలిగ్రాం ద్వారా పంపించండి.

శుభాకాంక్షల టెలిగ్రాములను ప్రత్యేక సచిత్ర పత్రికపైన, చక్కని రంగుల కవరులో అందజేస్తారు.

వ్యక్తిగతమైనవైనా, సాంఘికావసరాలకు చెందినవైనా మీరు ఎన్నుకొనడానికి ఎన్నో వాక్య సముదాయాలు ప్రత్యేకముగా కూర్చబడినాయి.

సాధారణ శుభాకాంక్షల టెలిగ్రాముకు కనీసపు ఛార్జి 75 నయా పైసలు. ప్రతి అదనపు మాటకి 10 నయా పైసలు వసూలు చేస్తారు.

డీ లక్స్ సర్వీసు

ఇంకా సన్నిహితముగా వుండాలని మీ రనుకొంటే దానికి డీ లక్స్ టెలిగ్రాం వుండనే వుంది.

మీకు కావలసినట్లే టెలిగ్రాములో సందేశాన్ని వ్రాయండి, కాని ప్రత్యేక సూచనల కాలములో మాత్రం "డీ లక్స్" అని మాత్రం వ్రాయడం మరచిపోకండి. మీ టెలిగ్రాము శుభాకాంక్షల పత్రికపైన అందజేయబడుతుంది.

శుభాకాంక్షలు లేక డీ లక్స్ టెలిగ్రాములద్వారా మీ సందేశాన్నందజేయండి

తంతి - తపాలా శాఖ

DA 63/300

రాజకీయ బాధితుల పిల్లలకు ఉపకార వేతనానికి దరఖాస్తులు

హైదరాబాదు, డిసెం 20

రాజకీయ బాధితుల పిల్లలు, మనమలకు సంబంధించిన ఉపకారవేతనాల దరఖాస్తులు ఈనెల 31వ తేదీలోగా ప్రభుత్వానికి చేరవలయునని, ఆ తరువాత అందిన యెడల పరిశీలించటము జరుగదని ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలియజేసింది.

రంజని = సికింద్రాబాద్
బసంత్ = హైదరాబాద్

వింటేకానిరుచితవియదు
మస్తేనేకానిమీకుతెలియదు,
కర్మసశాల పొందేప్రజాదరణ



నర్తనశాల

ప్రతిరోజు 3 ఆటలు:
2-30, 6-15, 9-30.

4 వ సంయుక్త వారం!
కడుపుబ్బనవ్వించే
కమ్మని హాస్యరస చిత్రం
యువ్ ఛా యాస్:
హాలిడే ఇన్ బాంబే

తా: శశికపూర్, విజయచౌదరి, రాజేంద్రనాథ్, ధుమల్.

దర్శకత్వం: పి.ఎల్. సంతోష్. సంగీతం: ఎస్. దత్తా.

అశోక్ హైదరాబాద్. మనోహర్ సికింద్రాబాద్
ఆటలు; 3-30, 6-30, 9-30
-మ్యూజికల్ ఫిల్మ్స్ రిలీజ్.

బందరు పోర్టు అభివృద్ధి ఆవశ్యకత

మచిలీపట్నం పురపాలక సంఘంవారి సన్మానసభలో గవర్నర్ ఉద్బోధ

(గోలకొండపత్రిక విలేఖరి)

బందరు, డిసెం 19

తాత్కాలిక గవర్నరు శ్రీ పి. చంద్రారెడ్డికి బందరు పురపాలక సంఘము వారు ఈమధ్య పౌరసన్మానం చేశారు.

తొలుత పురపాలక సంఘము అధ్యక్షులు సభ్యులను గవర్నరుకు పరిచయం చేశారు.

పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ పన్నాల వేణుగోపాలరావు తాత్కాలిక గవర్నరుకు సన్మానపత్రం సమర్పిస్తూ బందరురేవు అభివృద్ధిపై ఈ పట్టణము ఆధారపడివున్నదని రేవు అభివృద్ధికి తోడ్పడవలసిందని అభ్యర్థించారు.

డైరెక్టరేట్ పథకానికి తుదిరూపం ఇవ్వడానికి తోడ్పడవలసిందిగా ఆయన కోరారు.

సన్మానపత్రానికి గవర్నరు జవాబిస్తూ బందరు పట్టణ పౌర అవసరాలలో అత్యంత ముఖ్యమైన డ్రయినేజి మంచినీటి సరఫరా పథకాలు కాన్సిల్ సభ్యులు కృషి ద్వారానూ స్థానిక వనరుల వినియోగం ద్వారానూ అనతికాలంలోనే సాధ్యపడగలవని భావిస్తున్నానని అన్నారు.

వాటి విషయంలో మీరు కోరిన విషయాలను రాష్ట్ర ప్రభుత్వం సానుభూతితో పరిశీలించగలదని ఆయన హామీనిచ్చారు. బందరు పౌరుల శక్తి సామర్థ్యాలకు తోడ్పాటిస్తూ 1864 ప్రాంతంలో చరిత్రలో కనివినిఎరుగని తుఫానువల్ల బందరుపట్టణం దాదాపు సర్వనాశనం అయినదని అయితే యీ పట్టణ పూర్వవైభవాన్ని తిరిగి పొందడానికి పౌరులు విశేష కృషిచేశారని అన్నారు. ఈ సన్మానసభకు రాష్ట్ర మంత్రులు శ్రీ వై. శివరామప్రసాద్, శ్రీఎం.ఆర్.అప్పారావు, శాసనమండలి ఉపాధ్యక్షులుశ్రీజి.ఎస్.రాజు, కలెక్టరు శ్రీ సుబ్రహ్మణ్యం, జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ మాగంటి అంకినీడు హాజరయినారు.

తాత్కాలిక గవర్నరు కలెక్టరు భవనంలో లంచ్ ఏర్పాటు చేసినారు. మధ్యాహ్నం మచిలీపట్నం బార్ అసోసియేషన్ వారు గవర్నరు. శ్రీ చంద్రారెడ్డికి సన్మాన పత్రము సమర్పించారు.

ప్రసూతి విభాగం
ఆపరేషన్ థియేటర్

తాత్కాలిక గవర్నరు శ్రీ చంద్రారెడ్డి నేడిక్కడ జిల్లా హెడ్ క్వార్టర్సు ఆసుపత్రిలో ప్రసూతివిభాగంఆపరేషన్ థియేటరుకు శంకుస్థాపన చేశారు. జిల్లా వైద్యాధికారి శ్రీ హెచ్. మృత్యుంజయ రావు స్వాగతం చెప్పారు స్థానిక ట్రైనింగ్ కళాశాల విద్యార్థులు గవర్నరుకు వందనసమర్పణ చేశారు. శ్రీ దాలిపర్తి పిచ్చిహరి నాదస్వరముతో, వేదఘోషతో గవర్నరు ఆపరేషను థియేటరు నిర్మాణానికి పునాది రాయి వేశారు.

థియేటరు నిర్మాణానికి 17 వేల రూపాయల వ్యయముకాగలదని అంచనా. రాష్ట్రఆరోగ్యమంత్రి శ్రీ వై. శివరామప్రసాద్ సభకు హాజరయినారు.

కృష్ణాజిల్లా పరిషత్‌చే శ్రీ చంద్రారెడ్డికి సన్మానం

ఆర్థికాభివృద్ధి సాధన దృష్ట్యా పంచాయతీరాజ్ వ్యవస్థకు చెందిన సంస్థలకు విస్తృతమైన బాధ్యతలు అప్పగించడం జరుగుచున్నదని అందువల్ల పంచాయతీరాజ్ సంస్థలు విజయవంతంగా పనిచేయవలసిన అవశ్యకత ఎంతయినా వున్నదని తాత్కాలిక గవర్నరు శ్రీ పి. చంద్రారెడ్డి నేటి సాయంత్రం ఇక్కడ కృష్ణాజిల్లా పరిషత్ సన్మాన సభలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

ప్రజాస్వామ్య ప్రభుత్వ వ్యవస్థను స్థాపించడమే దానికి ఒక జీవిత విధానముగా మనం స్వీకరించామని ప్రజాస్వామ్య వ్యవస్థ ద్వారా వ్యక్తిగతాభివృద్ధి సాధించడానికి జాతీయ వ్యవహారాలలో సముచితపాత్రను స్వీకరించడానికి మంచి అవకాశాలు కల్పించబడగలవని గవర్నరు అన్నారు.

ప్రజాస్వామ్య వికేంద్రీకరణ, ప్రజాస్వామ్య సోపానం లక్ష్యసాధనను ఉద్దేశించి ప్రభుత్వం అనేక చట్టాలను రూపొందించినదని ఆయన వివరించారు.

జిల్లాపరిషత్తుపరిపాలనానిర్వహణను గవర్నరు ప్రసంశించారు.

అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలు తమవంతు పాత్రను ధనరూపంలోను, వస్తురూపంలోను, సమకూర్చడం విషయంలో జిల్లా పరిషత్ స్థాయీ సంఘాలు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.

ఇటీవల శాసన సభ ఆమోదించిన పంచాయత్‌రాజ్ బిల్లును ఆయన ప్రస్తావించి ఈ బిల్లులో అనేక అభివృద్ధికరమైన అంశాలు వున్నవని, స్థానిక స్వపరిపాలన వ్యవస్థకు రూపురేఖలు దిద్దడంలో ఈ బిల్లు ముందడుగని ఆయన పేర్కొన్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థ పునాదులను పటిష్టం చేయడానికి ఈ బిల్లులో పంచాయతీరాజ్ సంస్థలకు అధికారాలను, బాధ్యతలను అప్పగించడం జరిగిందని ఆయన వివరించారు.

మన రాష్ట్రంలో కృష్ణా జిల్లా అత్యంత ప్రాధాన్యం గల జిల్లా అని పేర్కొనడములో జేదాభిప్రాయానికి తావులేదని, ఆంధ్రప్రదేశ్ ధాన్యాగారమనే పేరు ప్రతిష్టలు రావడానికి కారణం ఈ జిల్లా అని ఆయన వివరించారు.

చైనా దురాక్రమణ ప్రతిఘటనకు ప్రజల సంసిద్ధతను తాను స్వయంగా ఈ పర్యటన సందర్భంలో గమనించానని కృష్ణాజిల్లాలో గ్రామీణ స్వచ్ఛంద సేవాదళాలలో 98వేల మంది పురుషులు, 13వేల మంది స్త్రీలు జేరడం ముదావహమని లక్షమందికి పైగా శ్రామికజ్ఞాంకులలో చేరారని ఆయన అన్నారు.

కృష్ణాజిల్లా పరిషత్ కార్యాలయం వద్ద గవర్నరుకు జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ మాగంటిఅంకినీడు వైస్‌చైర్మన్‌కు శ్రీఎస్.వి.ఆర్.జి.నరసింహారావుస్వాగతము చెప్పారు. విదప జిల్లా పరిషత్ సభ్యులను చైర్మన్ పరిచయంచేశారు, ఈ సన్మాన సభకు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీగొట్టిపాటిబ్రహ్మయ్య, మంత్రులు శ్రీ ఎం.ఆర్. అప్పారావు, శ్రీ శివరామప్రసాద్, శాసన మండలి ఉపాధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాజు ఇంకా అనేకమంది ప్రభృతులు కూడా హాజరయ్యారు.

జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ మాగంటి అంకినీడు గవర్నరుకు సన్మానపత్రం సమర్పిస్తూ జిల్లాపరిషత్ స్థోంది అనికూడా శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

బొగ్గు ధరలను ప్రాతిపదికపై నిర్ణయించారో కూడా యీ సంఘ సభ్యులకు తెలియజేశారు. బొగ్గు ధరల సవరణ సంఘం చేసిన సిఫార్సుల ప్రాతిపదికపై ప్రస్తుత ధరలను 1959లో నిర్ణయించారని యీ సంఘ సభ్యులకు అందజేసిన పత్రంలో పేర్కొనబడి ది.

బొగ్గు పరిశ్రమను జాతీయం చేసే విషయాన్ని గురించి ప్రస్తావిస్తూ అనేక చిన్న చిన్న బొగ్గుగనులను స్వాధీనము చేసుకునేకంటే, పబ్లికు రంగాన్ని క్రమేణా విస్తృతం చేయడం మంచిదని ప్రభుత్వం భావిస్తోందని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నట్లు తెలుస్తోంది.

వయోజన విద్యా కేంద్రాలలో అధ్యాపకులు

హైదరాబాద్, డిసెం 20

వచ్చే సంవత్సరం మేనెల 31వ తేదీ వరకు, వయోజన విద్యా కేంద్రాలలోవయోజనులవిద్యకుసంబంధించిన సర్టిఫికెట్ లేనివారుకూడా ఉపాధ్యాయులుగా పని చేయ వచ్చునని ప్రభుత్వ గెజిటులో వెలువడిన ప్రకటన ఒకటి తెలుప బడుతున్నది.

మంత్రుల పర్యటనలు

ముఖ్యమంత్రి డాక్టరు నీలం సంజీవరెడ్డి డిసెంబర్ 26వ తేదీన సాయంత్రం నిగడలకూరులోవికారాబాదు వెళుతారు.అచ్చట బేసికు శిక్షణ పాఠశాలను ప్రారంభించి అదేరోజు రాత్రి నగరానికి తిరిగివస్తారు.

కార్మిక, రవాణా శాఖల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి డిసెంబరు 28వ తేదీన హైదరాబాదు నుంచి మెదకు వెళుతారు జిల్లా క్రీడోత్సవాలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసి అదేరాత్రి రాజధానికి చేరుకుంటారు.

వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి డిసెంబరు 25వ తేదీన విమానంలో హైద్రాబాద్ నుంచి త్రివేంద్రం వెళుతారు. మర్నాడు కేప్ కామరిన్‌ను సందర్శిస్తారు. డిసెంబరు 27, 28వ తేదీలలో అటవీ విషయాల కేంద్ర మండలి సమావేశంలో పాల్గొంటారు. మర్నాడు పీర్మేడ్, పెక్కడీలను సందర్శిస్తారు. డిసెంబరు 30వ తేదీన కోజికనం, యూకలిప్టస్ తోటలను, 31వ తేదీన నిలంబూర్ శరనూర్ ఎర్రాకులలోని కానింగ్ ఫ్యాక్టరీలను, 64 జనవరి మొదటి తేదీన నీలంబూర్ తోటలను సందర్శిస్తారు. 2వ తేదీన హైద్రాబాదుకు చేరుకుంటారు.

పరిశ్రమలశాఖా మంత్రి డా॥ ఎం. ఎన్. లక్ష్మీ నరసయ్య డిశంబరు 27వ తేదీన హైదరాబాదు నుంచి మహాబూబ్‌నగర్ వెళ్తారు. ఆంధ్రజ్యాంకు శాఖకు ప్రారంభోత్సవం జరిపి అదేరోజు సాయంత్రం నగరానికి వస్తారు.

ధర్మాదాయ శాఖా మంత్రి శ్రీమతి టి.ఎన్. సదాలక్ష్మి డిసెంబరు 21వ తేదీన హైదరాబాదునుంచి మహాదేవ్‌పూర్ వెళ్తారు. మరునాడు హుజూరాబాదువెళ్ళి డిసెంబరు 23వ తేదీన రాజధానికి తిరిగివస్తారు.

రెవెన్యూశాఖా మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి జనవరి 5వ తేదీన భువనేశ్వర్ వెళ్ళి 14వ తేదీన నగరానికిచేరుకుంటారు.

ఆర్థిక సహకార శాఖల మంత్రిశ్రీ కె బ్రహ్మానందరెడ్డి డిసెంబరు 24వ తేదీన విమానంలో హైదరాబాదు నుంచి మద్రాసు వెళ్తారు. మరునాడు మహాబలిపురం వెళ్తారు. డిసెంబరు 27 లేదా 28 వతేదీన వైవేలి ప్రాజెక్టును సందర్శిస్తారు. డిసెంబరు 29నుంచి 31 వరకు మద్రాసులోవుండి 1964 జనవరి మొదటితేదీన హైద్రాబాదుకు తిరిగి వస్తారు.

విద్యుచ్ఛక్తి, నీటి వనరుల శాఖా మంత్రి శ్రీ పి. సి. సుబ్బారెడ్డి జనవరి 2 వ తేదీన విమానంలో హైద్రాబాదు నుంచి ఢిల్లీ వెళుతారు. జనవరి 3, 4 తేదీలలో విద్యుచ్ఛక్తి, నీటి వనరుల శాఖా మంత్రులసమావేశ లో పాల్గొని జనవరి 5 వ తేదీన హైద్రాబాదుకు తిరిగివస్తారు.

ఇటీవలనూతనముగా ఏర్పాటైన ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘానికి రేపు మధ్యాహ్నం 12 గంటలకు కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ పారితోషికోత్సవం చేస్తారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షత వహించనున్న ఈ ఉత్సవములో రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి. ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ డి. యస్. రెడ్డి ప్రసంగిస్తారు.

మధ్యమ ప్రణాళికా కాలంలో బొగ్గు అవసరాలు

పూర్తిగా తీరగలవని శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, డిసెం 20

తృతీయ ప్రణాళికాంతానికి బొగ్గు అవసరాలు "పూర్తిగా తీరగలవ"ని ప్రభుత్వం విశ్వసిస్తుందని ఉక్కు, గనులూ, భారీ ఇంజనీరింగు వ్యవహారాల కేంద్రమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఇటీవల యిక్కడ అ మంత్రిత్వ శాఖకు చెందిన పార్లమెంటు సభ్యుల ఇష్టాగోష్ఠి సంప్రదింపుల సంఘము సమావేశములో పేర్కొన్నట్లు తెలిసింది.

ప్రస్తుతం ఉత్పత్తి చాలినంతగా వుంది. అవసరాలు పూర్తిగా తీరుతున్నాయి. పైపెచ్చు కొంతమిగులు కూడా వుంది. అని కూడా మంత్రి అన్నారు. 1965-66 నాటికి దాదాపు 9.7 కోట్ల టన్నుల (అంటే 9.9 కోట్ల మెట్రిక్ టన్నుల) బొగ్గు అవసరం కాగలదన్న అంచనా ఆధారంగా, మొదట్లో తృతీయ ప్రణాళికకు బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను నిర్ణయించారు' కాని. యిప్పుడు బొగ్గుకుగిరాకితగ్గింది' 1965-66 నాటికి మొత్తం మీద దాదాపు 9 కోట్ల మెట్రిక్ టన్నుల బొగ్గు మాత్రమే అవసర మవుతుందని యిటీవల జరిగిన సర్వేనుబట్టి తెలుస్తోంది అనికూడా శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

బొగ్గు ధరలను ప్రాతిపదికపై నిర్ణయించారో కూడా యీ సంఘ సభ్యులకు తెలియజేశారు. బొగ్గు ధరల సవరణ సంఘం చేసిన సిఫార్సుల ప్రాతిపదికపై ప్రస్తుత ధరలను 1959లో నిర్ణయించారని యీ సంఘ సభ్యులకు అందజేసిన పత్రంలో పేర్కొనబడి ది.

బొగ్గు పరిశ్రమను జాతీయం చేసే విషయాన్ని గురించి ప్రస్తావిస్తూ అనేక చిన్న చిన్న బొగ్గుగనులను స్వాధీనము చేసుకునేకంటే, పబ్లికు రంగాన్ని క్రమేణా విస్తృతం చేయడం మంచిదని ప్రభుత్వం భావిస్తోందని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నట్లు తెలుస్తోంది.

ఉర్దూహాలులో "జోర్" దినోత్సవం

హైదరాబాదు, డిసెం 20

బహద్దుర్ ఖాన్ ఉర్దూ ఆర్ట్సు కళాశాల విద్యార్థుల ఆధ్వర్యాన ఈనెల 21, 22 తేదీలలో హిమాయత్‌నగర్ ఉర్దూహాల్‌లో "జోర్" దినోత్సవము జరుగనున్నది. కీర్తిశేషులు ప్రొఫెసర్ ఖాదర్ మొహియొద్దీన్ జోర్ సంస్మరణార్థం ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడినది.

మొదటిరోజు కార్యక్రమానికి శ్రీ యల్. యన్. గుప్త అధ్యక్షత వహిస్తారు. అనేకమంది ప్రముఖులు ప్రసంగిస్తారు.

రెండవరోజు ఉదయం సమావేశం జరుగుతుంది. శ్రీ జోర్ భాషాసేవను గురించి పలువురుప్రసంగిస్తారు. సాయంత్రము కవిసమ్మేళనానికి శ్రీ మఖ్దూం మొహియొద్దీన్ అధ్యక్షత వహిస్తారు.

పామ్రులో శ్రీ రాజేంద్ర ప్రసాద్ జయంతి

పామ్రు, డిసెం 20

భారతి సమితి ఆధ్వర్యమున శ్రీ దత్తాత్రేయ విద్యాలయంలో ఇటీవల డా॥ రాజేంద్ర ప్రసాద్ గారి జన్మదినోత్సవం జరిగింది. బాలికలు దైవప్రార్థన చేశారు.

శ్రీ కోగంటి దుర్గామల్లికార్జునరావు సభకు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు టి. వీరాంజనేయులు, చాగంటిశరభయ్యగార్లు శ్రీ రాజేంద్ర ప్రసాద్ గారి దేశ సేవను గానియాడి తోహారులర్పించారు.

గుడివాడలో కవితాగోష్ఠి

గుడివాడ, డిసెం 20

గుడివాడటవున్ హైస్కూలు ఉపాధ్యాయ సంఘమువారు మొన్న వనసంతర్పణ చేశారు. ఉదయపు భోజనానంతరం శ్రీ యం. మోహనరావు అధ్యక్షతను కవితాగోష్ఠి జరిగింది. శ్రీ జి శ్రీరామాచార్యులు దైవప్రార్థన చేశారు.

శ్రీ డి. ఎలీషా పద్యాలు చదివారు. శ్రీయుతులు వి. సూర్యప్రకాశరావు [హెడ్మాష్టరు] యమ్. వెంకటాచార్యులు, కోగంటి దుర్గామల్లికార్జునరావు ప్రసంగించారు. శ్రీ జె. ప్రకాశరావు వందన సమర్పణచేశారు.

బి. ఇ. ఫలితాలు

ఉస్మానియా యూనివర్సిటీ బి. ఇ. (1-5) పరీక్షాఫలితాలు యీ దిగువ ఇవ్వబడుతున్నాయి:

ప్యాసైనవారు: 5 7 15 42 108 14 15 85 94.

కంప్లీటు చేసినవారు: 55 56 57 58 60 64 65 68 70 71 72 73 77 80 81 82 83 84 86 88 89 90 91 92 94 95 96 97 98 99 100 నుండి 4 16 121 నుండి 25 27 29 నుండి 142 145 నుండి 156 158 నుండి 163 165 నుండి 178 223 24 227 నుండి 231 34 35 37 38 39 40 42 43 44 45 247 నుండి 254 56 58 59 60 61 64 266 నుండి 292 294 నుండి 305 307 నుండి 348 350 నుండి 362

పార్లమెంటరీ కాంగ్రెసు పార్టీనుండి ఎ.ఐ.సి.సి.కి 15 గురి ఎన్నిక

న్యూఢిల్లీ, డిసెంబరు 20

ఆలిండియా కాంగ్రెసు కమిటీకి 15 గురు సభ్యులను పార్లమెంటరీ కాంగ్రెసు పార్టీ నేడు యెన్నుకొన్నది.

ఎన్నుకోబడినవారిలో ఇరువురు పార్టీ కార్యదర్శులు శ్రీ రఘునాథ సింగ్, శ్రీ విభూతి మిశ్రాలు, కేంద్ర హోం మంత్రి సర్దార్ స్వర్ణ సింగ్, వ్యవసాయ మంత్రి డా॥ రాం సుభాగ్ సింగ్‌లు ఉన్నారు.

యెన్నికైన ఇతరులు వీరు:

శ్రీయుతులు మహావీర్ త్యాగి, ఆర్. ఎస్. దూగర్, తారకేశ్వరిసిన్హా డి. పి. కర్మార్కర్, అబిదలీ, పి. వెంకట సుబ్బయ్య, పి. ఆర్. చక్రవర్తి, రవీంద్ర వర్మ, జోషి ఆల్వ, ఎన్. శ్రీరామరెడ్డి, పి. ఆర్. పటేల్.

శ్రీ రఘునాథసింగ్‌కు అందరికన్న షత్యధిక ఓట్లు 261 వచ్చాయి. శ్రీ మహావీర్ త్యాగికి 253 వచ్చాయి. శ్రీ బి. ఆర్. పటేల్, శ్రీ కమలనయన బజాజ్‌లకు ఇరువురికూ 142 ఓట్లు సమానముగా వచ్చినందున ప్రథాని శ్రీ నెహ్రూ టాస్ వేయగా శ్రీ పటేల్ ఎన్నిక ధ్రువపరుపబడింది.

15స్థానాలకు 43 గురుపోటీచేశారు. మొత్తం 400 మంది సభ్యులకు 407 మంది యెన్నికల్లో పాల్గొన్నారు.

పంచాయతీల ఆర్థిక వనరులు

పరిశీలకబృందంచేసినసిఫారసులు

రోహటాకు, డిసెంబరు 20

మినహాయింపు లేకుండా నిర్బంధముగా ఇండ్లపన్ను వేయడము, వృత్తిపన్ను, శకటాలపన్ను విధించడంవల్ల అన్నిరాష్ట్రాలలో పంచాయతీల ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచవచ్చని భారత ప్రభుత్వం పంచాయతీల ఆర్థికవనరుల అభివృద్ధి పరచుటకు ఏర్పరచిన ఐదుగురు సభ్యుల పరిశీలక బృందం సిఫారసు చేసింది.

ఈటీము చేసిన సిఫారసులు నేడు అందినవి.

హేమేంద్రిషా ఛాయాచిత్రప్రదర్శనం

కాశ్మెంట్, డిసెంబరు 20

అహ్మదాబాద్‌కు చెందిన హేమేంద్రషా ప్రతిభావంతుడైన ఛాయాచిత్రకళాకారుడు. ఆయనతీసిన 101 ఛాయాచిత్రాల ప్రదర్శనం కాశ్మెంటులో బహుళ ప్రజాదరణ చూరగొన్నది. రెండు వారాలలో ఈప్రదర్శనాన్ని 26000 మంది ప్రజలు చూశారు.

ఈ ప్రదర్శనం ఉజ్బెకు రష్యన్ భాషలలో టెలివిజనులో చూపబడింది. దానిని సుమారు 200,000మంది టెలివిజను ప్రేక్షకులు చూశారు. పత్రికలు కూడా ఈ ప్రదర్శనాన్ని చాల ప్రశంసించాయి.

మిజో జాతీయ ఫ్రంట్ నాయకుని అరెస్టు

షిల్లాంగ్, డిసెం 20

మిజో నేషనల్ ఫ్రంట్ అధ్యక్షుడు లాల్‌డెంగా మిజో కొండప్రాంతములో గత మంగళవారం భారత రక్షణ నిబంధనలక్రింద అరెస్టు చేయబడినాడు.

ఈతను మిజో కొండప్రాంతాలు భారత యూనియన్‌నుండి విడివడాలని జాతీయ వ్యతిరేక ఉద్యమాన్ని సాగిస్తున్నటుల అధికారికంగా తెలుస్తున్నది; సిల్చార్ జైలులో ఈతని వేశారు.

ఎన్. సి. సి. ఎ. సి. సి. కెడెట్ల సంఖ్య పెరుగుదల

రాష్ట్ర విద్యా మంత్రి వెల్లడి

హైదరాబాద్, డిసెం 20

మన రాష్ట్రంలో ఎన్. సి. సి. మరియు ఎ. సి. సి. కెడెట్ల సంఖ్య పెరుగుతున్నదని కళాశాలలోని బాలురందరికి ఎన్. సి. సి. శిక్షణ నిర్బంధం చేయబడినదని విద్యా మంత్రి పి. వి. జి. రాజు నేడు తెలిపారు.

మన రాష్ట్రానికై 62 రైఫిల్ రేంజీలు మంజూరు చేయబడినదని. అందులో ఈ విద్యా సంవత్సరంలోపుగానే 54 రేంజీలు నికరపరచబడుతవి. సాయంకళాశాలలు, డబుల్ షిఫ్టు పిస్టం, ప్రయివేటుగా ఎన్. ఎస్. ఎల్. సి. పరీక్షల్లో కూర్చొనడానికి బాలికలకు కల్పించిన సౌకర్యంవల్ల ఏర్పడిన లోపాల తొలగింపునకై ప్రభుత్వం విశ్వవిద్యాలయ చట్టాన్ని సవరించదలుస్తున్నటుల విద్యా మంత్రి పేర్కొన్నారు.

రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి మండలి

డైరెక్టర్ల నియామకం

హైదరాబాద్, డిసెం 20

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి మండలికి ఈ దిగువ వారిని తిరిగి ఒక సంవత్సరం కొరకు డైరెక్టర్లుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

అధికారులు; పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ వి. కె. రావు ఉపాధ్యక్షుడు. ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ యమ్. ఏ. అజ్ఞాసి, వాణిజ్య పరిశ్రమల శాఖాధికారి శ్రీ బి. ఎల్. వోటు.

అనధికారులు: శ్రీయుతులు వి. రామకృష్ణ; మద్రి సుదర్శనం; రాజా రామదేవరావు, జైచంద్ డి. లావోడి.

అమెరికా ధాన్యం అమ్మకమువల్ల చేకూరిన నిధులు

గత అక్టోబరు వరకూ 822 కోట్లు

న్యూఢిల్లీ, డిసెం 20

పి.ఎల్. 480 పథకం క్రింద అమెరికానుంచి దిగుమతి చేసుకొన్న వ్యవసాయోత్పత్తుల అమ్మకంమూలముగా అక్టోబరు 31వ తేదీనాటికి రు.822.81 కోట్లమేరకు నిధులు సమకూడినాయి. ఈ దిగుమతులకు రూపాయలలో సొమ్ము నిలువలకు వర్తించే ఒప్పందాలకు అనుగుణముగా రు. 175 కోట్ల మొత్తం అమెరికా ప్రయోజనార్థం కేటాయించి ఉంచడం జరిగింది.

ఈ సొమ్ము మొత్తాలనుంచి, భారత దేశంలోని అమెరికా రాయబార కార్యాలయ నిర్వహణకు అయ్యేఖర్చు భరిస్తారు. భారత ప్రభుత్వం ఆమోదంతో అమెరికాలోని వ్యాపార సంస్థలతోకలిసి భారతదేశములో సంస్థలు నిర్వహించే వాణిజ్య కార్యక్రమాలకు ఈ మొత్తంలోనుంచి అప్పులు ఇస్తారు. ఇంతేకాక భారతదేశములో వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కార్యక్రమాలకూ, ప్రభుత్వ ఆమోదం పొందిన విద్యా పరిశోధన ప్రాజెక్టులకు ఈ మొత్తం నుంచి ఆర్థిక సహాయము అందజేస్తారు. పోగా మిగిలిన సొమ్ము (ఇది అమెరికానుంచి దిగుమతి అయిన వ్యవసాయోత్పత్తుల అమ్మకం మూలముగా వచ్చిన సొమ్ములో దాదాపు 80 శాతం వరకు ఉంటుంది.)ఇండియా రిజర్వు బ్యాంకులో డిపాజిట్ చెయ్యబడుతున్నది. ఈ డిపాజిటు చేసిన సొమ్ము 1న్నర శాతం వడ్డీఉండే భారత ప్రభుత్వ ప్రత్యేక సెక్యూరిటిలలో మదుపుపెట్టిఉంచారు. అమెరికా భారత ప్రభుత్వాలు ఆమోదంతో మన దేశంలో అభివృద్ధి ప్రాజెక్టులకుగాను దీర్ఘకాలిక ఋణాలు, గ్రాంటులు ఇవ్వవలసి వచ్చినప్పుడు మాత్రమేఇందులో నుంచి సొమ్ము తీసుకోవడం జరుగుతున్నది.

ఈ విషయాలు లోక్‌సభలో కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ తెలియజేశారు.

నాగార్జున కొండవద్ద మ్యూజియం మార్చి 15వరకు మూసివేత

హైదరాబాద్, డిసెం 20

నాగార్జున కొండదగ్గర వున్న మ్యూజియంనీ, సాంకేతిక పరికరాల విభాగాన్నీ కొండమీద కొత్తగా నిర్మించినమ్యూజియం భవనానికి తరలించి, అమర్చేపని సాగుతున్నందువల్ల, వచ్చే మార్చి 15వరకు మ్యూజియం మూసివుంటుంది.

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు విద్యుచ్ఛక్తి ఇన్‌స్పెక్టరేట్

ప్రకటన

1956 సం॥ ఇండియన్ విద్యుచ్ఛక్తి నిబంధనలయొక్క 71 (2) నిబంధనప్రకారం కోరబడిన విధంగా 14 రోజులకు తక్కువకానట్టి నోటీసును ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్‌కు యివ్వకుండా మరియు పై నిబంధనల 63 వ నిబంధన ప్రకారం కోరబడిన ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ ఆమోదం పొందకుండా కొంతమంది యజమానులు నియోన్ సైన్ ఇన్‌స్టాలేషన్లను నుపయోగిస్తున్నారని యీ కార్యాలయమునకు తెలియవచ్చినది.

1956 ఇండియన్ విద్యుత్ నిబంధనల 141 వ నిబంధన ప్రకారము 1956 విద్యుత్ నిబంధనల 71 (2) నిబంధన మరియు 63 వ నిబంధనలను ఎవరయితే వ్యతిరేకించెదరో అట్టివారికి పైన పేర్కొనబడిన ప్రతి నిబంధన ప్రకారం రు. 300/- వరకు జరిమానా విధించబడును. ఇంకనూ వ్యతిరేకించుచున్న యెడల ప్రతి రోజుకు రు. 50/- జరిమానా విధించబడును.

నియోన్ సైన్ యజమానులకు ముఖ్యంగా మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునదేమనగా తెలంగాణ ప్రాంతంలోనివారు ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ (వెస్టు) హైదరాబాద్‌కు మరియు ఆంధ్ర ప్రాంతమువారు సంబంధించినవారు ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ (ఈస్టు) కర్నూల్‌కు కాపీలు ఇస్తున్నట్లు పేర్కొనుచు చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ టు గవర్నమెంట్ హైద్రాబాద్‌కు 14 రోజులకుముందు నోటీసు ఇవ్వకుండాను మరియు 1956 ఇండియన్ విద్యుత్ నిబంధనల 63వ నిబంధన ప్రకారం ఆమోదం పొందకుండా ఉపయోగించకూడదు.

పై నిబంధనలకు విరుద్ధంగా యెవరయితే అట్టి ఇన్‌స్టాలేషన్లు ఉపయోగించెదరో అట్టివారు స్వయంగా కష్టములను ఎదుర్కొని మరియు 1956 ఇండియన్ విద్యుత్ నిబంధనల 141 వ నిబంధన ప్రకారం శిక్షించబడుదురు.

ఎస్. ఎ. ఖాదర్,
చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ టు గవర్నమెంట్

నేటి రాత్రి నేటి రాత్రి

క్రిక్కిరిసిన ప్రేక్షకులతో నడుచుచున్నది. గొప్ప చారిత్రాత్మక చిత్రమని పొగడబడుచున్నది.

రాంసే ప్రొడక్షన్స్ (ఇండియా) సమర్పించు:

రుస్తుమ్ షొరాబ్

దర్శకత్వం: విక్రం బేడ్‌కర్. సంగీతం: సజ్జాద్.

తా: పృథ్వీరాజ్, ప్రేమ్‌నాథ్, సురయ, ముంతాజ్, మురాద్, హీరాలాల్, సజ్జన్.

ప్యాలెస్ హైదరాబాద్ అలంకార్ సికింద్రాబాద్
నేడు రేపు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30
—కపూర్‌చంద్ అండ్ బదర్స్ రిలీజ్.

విజయవంతమైన 6వ సంయుక్త వారం!

నసీర్ హుసేన్స్ సంగీతమయ చిత్రం:

ఫిర్ వొహి